తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల
సోమవారం
17 నవంబర్ 2025
పేజీలు : 8

## శుభకార్యంలో పాల్గొన్న

# మాజీ జెడ్పిటిసి



**సదా శివనగర్ నవంబర్ 16 (జనంసాక్షి)**
కామారెడ్డి జిల్లా సదాశివనగర్ మండలం మర్కల్ గ్రామానికి చెందిన పెద్దగంగారెడ్డి కుమారుని వివాహానికి హాజరై వధూవరులను ఉమ్మడి సదాశివ నగర్ మండల మాజీ జెడ్పిటిసి పడిగేల రాజేశ్వరరావు తో పాటు పలువురు నాయకులు హాజరైఆశీర్వదించారు .ఆదివారం గాంధారి సదాశివ నగర్ మండలాల్లోని పలు శుభకార్యాలలో పాల్గొన్నారు. గాంధారి మండల కేంద్రంలో సోలంకి రామారావు మన్మణి నామకరణంలో కార్యక్రమంలోపాల్గొన్నారు. అనంతరం బొంపల్లి గ్రామంలో వడ్ల లింగాచారి కూతురు వివాహానికి హాజరై వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు ఉమ్మడి నిజామాబాద్ జిల్లా గొర్రెల పెంపకం సహకార సంఘం మాజీ అధ్యక్షుడు మార్కంటి భూమయ్య ,జిల్లా బీసీ నాయకుడు కాలాలి సాయ గౌడ్ ,టిఆర్ఎస్ సీనియర్ నాయకుడు వేణుగోపాల్ రెడ్డి ,విట్టల్ రావు తిరుమనపల్లి రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సహాయం కోసం ఎదురుచూస్తున్న బాధితుడు

**సదా శివనగర్ నవంబర్ 16 (జనంసాక్షి)**
మార్కల్ గ్రామానికి చెందిన పుల్లూరి రాజయ్య రెక్క ఆడితే గాని డొక్కాడని కూలి కుటుంబం భార్య లక్ష్మి ఇతనికి ముగ్గురు కుమారులు విద్యను అభ్యసిస్తున్నారు. కూలి పనులు చేసుకుంటూ కుటుంబాన్ని పోషించేవాడు కూలి పనుల రిత్య పనులు ముగించుకొని ఇంటికి వస్తున్న క్రమంలో బండి అదుపుతప్పి కాలు విరిగి హాస్పిటల్ పాలయ్యాడు .హాస్పిటల్ లో 80 వెయ్యుల రూపాయలు అప్పు చేసి చికిత్స పొందుతున్నాడు. అప్పు తీర్చేది ఎలా బ్రతుకు బతికేదెలా అంటూ రాజయ్య కుటుంబ సభ్యులు దిక్కుతోచని స్థితిలో కన్నీరు మున్నీరు అవుతున్నారు. రాజయ్య తండ్రి చిన్న రాజయ్య ఇతనికి నలుగురు సంతానం కూతుళ్లు ముగ్గురు కూతుళ్ళ పెళ్లిళ్లు చేసి ఉన్న ఎకరం భూమి అమ్మి పెళ్లిళ్లు చేశాడు. రాజయ్య కూలి పనులు నిత్యం చేస్తూ చిన్న పూరిగుడిసెలో ఉంటూ కుటుంబాన్ని పోషించేవాడు. కాలు విరిగి హాస్పిటల్ పాలు అవ్వగా అప్పులు చేసి మా కుటుంబ సభ్యులు ప్రాణాన్ని కాపాడుతున్నారు . ఎవరన్నా నాయందు నా కుటుంబ సభ్యుల యందు దయచేసి సాయ సహకారాలు అందించాలని వేడుకుంటున్నాడు.





### రాష్ట్ర ఆదివాసి తోటి గోండు యువజన సంఘం రాష్ట్ర గౌరవ సలహాదారుడిగా సోయం రాంబాబు, జిల్లా యువజన సంఘం జిల్లా కో కన్వీనర్ గా సోయం రమేష్ ఎన్నిక

**సైదాపూర్ నవంబర్ 16 (జనంసాక్షి) :**
సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ నియోజకవర్గంలోని కుచనపల్లి లో నిర్వహించిన రాష్ట్ర ఆదివాసి తోటి యువజన సంఘం రాష్ట్రభాడి సమావేశంలో రాష్ట్ర అధ్యక్షుడు ఆత్రం కమల మనోహర్ మరియు రాష్ట్ర తోటి యువజన సంఘం అధ్యక్షుడు శే దమాకి సారయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో సైదాపూర్ మండలం వెంకటేశ్వర్ల పల్లె గ్రామానికి చెందిన సోయం రాంబాబు రాష్ట్ర గౌరవ సలహాదారుడిగాను మరియు సోయం రమేష్ ను జిల్లా యువజన సంఘం కోకన్వీనర్ గా ఎందుకున్నారు. అనంతరం సోయం రాంబాబు రమేష్ మాట్లాడుతూ మమ్ములను ఎన్నుకున్నందుకు అందరికీ కృతజ్ఞతలు తెలిపారు .

### తెలంగాణ రాజ్యాధికార పార్టీ మండల అధ్యక్షుడిగా బుర్ర అశోక్ గౌడ్ నియామకం

### మండల ప్రధాన కార్యదర్శిగా దరిపెల్లి రాజేందర్ ప్రసాద్ నియామకం

**చిగురుమామిడి నవంబర్ 16 (జనంసాక్షి):**
తెలంగాణ రాజ్యాధికార పార్టీ చిగురుమామిడి మండల అధ్యక్షుడిగా మండలంలోని నవాబుపేట గ్రామానికి చెందిన బుర్ర అశోక్ ను నియమిస్తూ జిల్లా అధ్యక్షురాలు గంగిపెల్లి అరుణ శనివారం ఉత్తర్వులను అందజేశారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షురాలు అరుణ మాట్లాడుతూ తెలంగాణ రాజ్యాధికార పార్టీ సంస్థ గత నిర్మాణాన్ని బలవపేతం చేయడంలో భాగంగా,తెలంగాణ రాజ్యాధికార పార్టీ కరీంనగర్ జిల్లాలోని వివిధ మండలాల అధ్యక్షులను,ప్రధాన కార్యదర్శులను నియమిస్తూ ఉత్తర్వులను జారీ చేసినట్లు పేర్కొన్నారు.మండలంలోని కొండాపూర్ గ్రామానికి చెందిన దరిపల్లి రాజేందర్ ప్రసాద్ ను మండల ప్రధాన కార్యదర్శిగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.గ్రామస్థాయిలో టిఆర్పి పార్టీ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తామన్నారు.తన నియమకానికి సహకరించిన రాష్ట్ర కార్యదర్శి అఖిల్ పాషాకు,జిల్లా కార్యదర్శి గంగిపల్లి అరుణకు, వాటి కార్యకర్తలకు నాయకులకు బుర్ర అశోక్ గౌడ్ ధన్యవాదాలు తెలిపారు.








# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**కథలాపూర్ నవంబర్ 16 (జనంసాక్షి):**
కథలాపూర్ మండలం భూసేనరావుపేట గ్రామంలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం 1997- 1998 సంవత్సరము లో చదువుకున్న పదవ తరగతి విద్యార్థులు ఒకే వేదికపై కలిసి చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకొని చదువు చెప్పిన గురువులకు సన్మాన కార్యక్రమం నిర్వహించి మరియు ఆడపడుచులు అందరూ ఒకరికొకరు గాజులు వేసుకొని కార్తీక మాసం సందర్భంగా నిరువుహించుకున్నారు. మరియు అందరూ కలిసి బోజనలు చేసి అందరు ఒకరికొకరు ఆటపాటల మధ్యలో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.

## నిశ్చితార్థ వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి



**సుల్తానాబాద్,నవంబర్ 16(జనంసాక్షి) :** సుల్తానాబాద్ పట్టణంలోని యాదవ్ నగర్ యూత్ ప్రెసిడెంట్ దాసరి విజయ్ నిశ్చితార్థం వేడుకలో పాల్గొని, కాబోయే నూతన దంపతుల్ని పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి హాజరై ఆశీర్వదించారు.వారి వెంట బి ఆర్ఎస్ సీనియర్ నేత, గర్రెపల్లి సింగిల్ విండో చైర్మన్,జూపల్లి సందీప్ రావు, మాజీ ఎంపీటీసీ సభ్యులు,సూర శ్యామ్, బోయిని రాజమల్లయ్య, శ్రీనివాసరెడ్డి, అనుమాలబాపూరావు, కూకట్ల గోపి,గందె మల్లికార్జున్,గొట్టం మహేష్, కాంపెల్లి రాజు,కనవేణి సతీష్, నల్లవెల్లి ప్రభాకర్, రాకేష్ బి ఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

## నూతన వధూవరుల్ని ఆశీర్వదించిన పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి



**సుల్తానాబాద్,నవంబర్ 16(జనంసాక్షి) :** సుల్తానాబాద్ పట్టణంలోని ఎస్సార్ గార్డెన్స్ లో తొర్రి కొండ సత్యనారాయణ కుమారుడు వివాహ రిసెప్షన్ వేడుకలో మాజీ శాసనసభ్యులు దాసరి మనోహర్ రెడ్డి హాజరైనూతన వధూవరులకు ఆశీర్వాదాలు అందించి, శుభాకాంక్షలు తెలిపారు.వారి వెంటబి ఆర్ ఎస్ సీనియర్ నేత, గర్రెపల్లి సింగిల్ విండో చైర్మన్,జూపల్లి సందీప్ రావు, మాజీ ఎంపీటీసీ సభ్యులు,సూర శ్యామ్, బోయిని రాజమల్లయ్య, శ్రీనివాసరెడ్డి, అనుమాలబాపూరావు, కూకట్ల గోపి, గందె మల్లికార్జున్,గొట్టం మహేష్, కాంపెల్లి రాజు, కనవేణి సతీష్, నల్లవెల్లి ప్రభాకర్,రాకేష్ బి ఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు ఉన్నారు.

## సుల్తానాబాద్ మండలం చిన్నకల్వల స్టేజి వద్ద ఘోర రోడ్డు ప్రమాదం ఒకరి మృతి



**సుల్తానాబాద్,నవంబర్ 16(జనంసాక్షి) :** మండలం లోనిచిన్నకల్వల గ్రామానికి చెందిన రాపెల్లి రాజేశం ఇంట్లోని చెత్తను రోడ్డు పక్కన ఉన్న డంపులో పారబోసి, తిరిగి ఇంట్లోకి వెళుతుండగా కరీంనగర్ నుండి పెద్దపల్లి వైపు అతి స్పీడ్ తో వెళ్తున్న టీఎస్ 22 జె 6966 కారు ఢీకొట్టడంతో రాపల్లి రాజేశం అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం అందుకున్న సుల్తానాబాద్ ఎస్సై శ్రావణ్ కుమార్ ఘటన స్థలానికి చేరుకొని సంఘటన వివరాలను అడిగి తెలుసుకున్నారు. కేసు నమోదు చేయనున్నట్లు ఎస్సై శ్రావణ్ కుమార్ తెలిపారు.

## 29మంది కారుణ్య నియామక పత్రాలను అందుకున్న ఆర్జీ-2 ఏరియా అభ్యర్థులు



**యైటింక్లయిన్ కాలనీ నవంబర్ 16 (జనంసాక్షి) :** సింగరేణి సంస్థ మెగా జాబ్ మేళాలో ఆదివారం సింగరేణి వ్యాప్తంగా 374మంది అభ్యర్థులకు ఆపాయింట్ మెంట్ ఆర్డర్లు కొత్త గూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివ రావు, సింగరేణి సంస్థ సీఅండ్ ఎండి ఎన్ బలరా మ్, కొత్తగూడెం కలెక్టర్ జితేష్ వి పటేల్, కొత్తగూడెం ఎస్పి రోహిత్ రాజు, డైరెక్టర్ (పా) గౌతమ్ పోట్రు, సింగరేణి డైరెక్టర్లు, యూనియన్ ప్రతినిధులు సీతారామయ్య, త్యాగరాజు, కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ శాలెంరాజుల ఆధ్వర్యంలో 11డివిజన్లకు సంబంధిం చిన 374మంది అభ్యర్థులకు నియమాక పత్రాలను అందజేశారు. ఇందులో భాగంగా ఆర్జీ-2 ఏరియాకు 29మంది యువతకు కారుణ్య నియమాక పత్రాలను అందజేసినట్లు సంక్షేమాధికారి పీ. సాయికృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ కార్పొరే ట్ ఏరియా జనరల్ మేనేజర్లు, అధికారులు, మాజీ ఉద్యోగుల వారి కుటుంబసభ్యులు పాల్గొన్నారు.

# ఘనంగా కార్తీక వన సమారాధన కార్యక్రమం

**సుల్తానాబాద్,నవంబర్ 16(జనంసాక్షి) :** ఆదివారం కరీంనగర్ అఖిల బ్రాహ్మణ సేవా సంఘం ప్రతిష్టాత్మకమైన పురాతన దేవాలయం నీరుకుల్ల శ్రీ రంగనాయక స్వామి దేవాలయ ఆవరణలో కార్తిక వన సమారాధన కార్యక్రమాన్ని ఘనంగా అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బ్రాహ్మణ మహిళలు అందరు కూడా ఈ కార్తీకమాసంలో భక్తిశ్రద్ధలతో ఉసిరి చెట్టు కింద దీపారాధన చేయడం వలన తమ కోరికలు నెరవేరుతున్న విశ్వాసంతో పెద్ద ఎత్తున దీపారాధన కార్యక్రమాన్ని నిర్వహించారు. కుటుంబ సమేతంగా తరలివచ్చిన బ్రాహ్మణులు విష్ణు శివ ఆరాధన తో ఈ ప్రాంగణం మారుమోగింది..బ్రాహ్మణోత్తములచే విష్ణు శివులకు అభిషేకం.విష్ణు సహస్రనామాల,లలిత సహస్రనామాలతో, ఆ ప్రాంగణం మారుమోగింది. కరీంనగర్ నుంచి దాదాపు 300 మంది బ్రాహ్మణులు తరలి వచ్చి పురాతనమైన ఎంతో విశిష్ట గలది మహిమాన్వితమైన శ్రీ రంగనాయక స్వామి దేవాలయాన్ని దర్శించడమే కాకుండా ఈ ఆలయానికి వచ్చి పునీతులము అయినమని భక్తులు ఎంతో ఆనందాన్ని వ్యక్తపరిచారు. కరీంనగర్ చుట్టూ ప్రాంతాల వారే కాకుండా సుల్తానాబాద్ ప్రాంతం నుంచి అధిక సంఖ్యలో బ్రాహ్మణులు ఈ కార్యక్రమంలో పాలు పంచుకున్నారు తోగుట రంగంపేట పీఠాధితులు



శ్రీశ్రీశ్రీ మాధవనంద సరస్వతి స్వామివారి శిష్య బృందం చే భక్తి గీతాలతో ప్రాంగణం మారుమూల అఖిల బ్రాహ్మణ సేవా సంఘం కరీంనగర్ సభ్యులు అందరు పాల్గొని వన సమారాధ కార్యక్రమంలో అన్నదానం నిర్వహించడం జరిగింది.ఈ ఈ కార్యక్రమంలో పురం ప్రేమ్ చందర్రావు, దన్నాయక్ తదితరులు పాల్గొ న్నారు.



## అయ్యప్ప ఆలయంలో ఘనంగా పడిపూజ

**యైటింక్లయిన్ కాలనీ నవంబర్ 16 (జనంసాక్షి) :** పట్టణములోని శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి ఆలయంలో ఉత్తర నక్షత్ర పర్వదినాన్ని పురస్కరించుకుని శనివారం రాత్రి పడిపూజ నిర్వహించారు. ఉదయం ఆలయంలో గురుస్వామి అద్దంకి సారంగాచారీ, ఆలయ అర్చకులు దేవ్ ప్రకాష్ పాండేలు అయ్యప్ప మూలవిరాట్, గణపతి, నాగరాజు, సుబ్రమణ్యస్వామి, మాలికాపురోత్తమ స్వాములకు అభిషేకాలు నిర్వహించి పలు ప్రత్యేక పూజలు నిర్వహించి హెూమం నిర్వహించారు. రాత్రి అయ్యప్ప స్వామి పడిపూజ 18మెట్లకు పూజలు ఘనంగా నిర్వహించారు. అయ్యప్ప భజనపాటలతో ఆలయ ప్రాంగణమంతా మారుమోగింది. పడిపూజ ఆనంతరం హరతి, తీర్థప్రసాదాలు స్వీకరించి అల్పహారం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షుడు కాల్వ చంద్రశేఖర్ రెడ్డి, కమిటీ సభ్యులు, అయ్యప్ప స్వాములు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ధ్వజారోహణ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ తిరుపతి

**రుద్రంగి నవంబర్ 16 (జనం సాక్షి)**రుద్రంగి మండల కేంద్రంలో ఆదివారం అయ్యప్ప స్వామి దేవాలయంలో ధ్వజారోహణ కార్యక్రమాన్ని కమిటీ సభ్యులు ఘనంగా నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి స్థానిక వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుపతి పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... అయ్యప్ప స్వామి ఆలయంలో ప్రతి ఏటా నిర్వహించే ధ్వజారోహణ కార్యక్రమం ఈరోజు ఆలయ కమిటీ సభ్యులచే ఘనంగా నిర్వహించామని తెలిపారు. ఇందులో భాగంగానే పుణ్యా వచనం, కలశ పూజ, స్వామివారికి అభిషేకముతో పాటు జెండాను ఎగరవేసి ద్వాజారోహణ కార్యక్రమాన్ని ఐదు రకాల ఆకులు, మామిడి, జువ్వి, మర్రి ,అల్లనేరేడు, రావి కొమ్మలతో దర్భాతో ధ్వజ స్తంభాన్ని అలంకరించి వేద బ్రాహ్మణులచే పూజలు నిర్వహించడం జరిగినది తెలిపారు.అయ్యప్ప స్వామి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండి పాడిపంటలు సమృద్ధిగా పండాలని ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో అష్ట ఐశ్వర్యాలతో ఉండాలని స్వామివారిని వేడుకున్నట్లు తెలిపారు. అనంతరం ధ్వజారోహణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ భక్తులు ఆలయ కమిటీ చైర్మన్ అట్టేపల్లి మల్లేశం, వడ్ల శర్మ, శివం, ఆలయ కమిటీ సభ్యులు అయ్యప్ప స్వామి భక్తులు దీక్షాపరులు గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## యువ వికాసం నిధులు మంజూరు చేయాలి

### ముత్తారం మాజీ వైస్ ఎంపీపీ సుధాటి రవీందర్ రావు



**ముత్తారం నవంబర్ 16 (జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాసం పథకం కింద ఎంపికైన లబ్దిదారుల పేర్లు ప్రకటించి లబ్దిదారులకు నిధులు మంజూరు చేసి వారి అకౌంట్లలో నగదు జమ చేయాలని ముత్తారం మాజీ వైస్ ఎంపీపీ సుధాటి రవీందర్ రావు అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి కల్పించడానికి రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా రూ.50 వేల నుండి రూ.4 లక్షల వరకు రుణాలు అందిస్తామని చెప్పి రూ.6వేల కోట్లను కేటాయించడం జరిగిందని ప్రభుత్వం ప్రకటించడం జరిగిందన్నారు.ఈ పథకానికి రాష్ట్రంలోని నిరుద్యోగులు అర్హులు 16 లక్షల మంది దరఖాస్తు చేసుకున్నారని తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం జూన్ 2న లబ్దిదారులకు నిధులు మంజూరు చేస్తామని రుణాల మంజూరు పత్రాలను అందిస్తామని ప్రభుత్వం తెలిపి ఇంతవరకు వారికి మం జూరు పత్రాలను అందించకపోవడం సరైంది కాదు అన్నారు .ప్రభు త్వం అలస్యం చేయకుండా అర్హులైన లబ్దిదారులకు నిధులు మంజూరు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరాడు.గ్రామీణ ప్రాంత యువతి ఉద్యోగ ఉపాధి లేక వివిధ పంటల పనులకు వెళ్తున్నారని అన్నారు.

## జీరో టీల్లేజ్ మొక్కజొన్నతో రైతులకు అధిక లాభం



**మేడిపల్లి,నవంబర్ 16 (జనం సాక్షి):** జగిత్యాల జిల్లాలోని మేడిపల్లి మండల రైతులు వరి పొలాలు కోసిన తర్వాత దున్న కుండానే మొక్కజొన్న పంట వేసే విధానం దినదినాభివృద్ధి చెందుతుంది అని, ముఖ్యంగా పోరుమల్ల,కట్లకుంట,తొంబారావుపేట రైతులు ఈ విధానంతో సమయం వృధా కాకుండా ఆదాయం పెంచుకుంటూ భూమిని, పర్యావరణాన్ని రక్షించడంలో తమ పాత్రను పోషిస్తున్నారని మండల వ్యవసాయ అధికారి ఎండి షాహిద్ అలీ తెలిపారు. మేడిపల్లి మండలంలోని రైతులు జీరో టిలేజ్ విధానంలో మొక్కజొన్న వేస్తున్న తోటలను వ్యవసాయ అధికారి పరిశీలించి సూచ నలు చేశారు.ఏ ఇ ఓ రాధ,రైతులు పాల్గొన్నారు.

## పురాతన శివాలయం జీర్ణోదరణ పనులు ప్రారంభించిన గ్రామస్తులు

**ముస్తాబాద్నవంబర్ 16 (జనం సాక్షి):** మండలం గూడెం గ్రామంలో పురాతన శివాలయం జీర్ణోదరణ పనులను ఆదివారం ప్రారంభించారు ప్రాచీన పరిరక్షణకు గ్రామ పెద్దలు పెద్ద ఎత్తున విరాళాలు అందజేశారు ప్రత్యేక పూజల అనంతరం జీర్ణోద్ధరణ పనులను ప్రారంభించారు ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు రుద్రమణి, కాంగ్రెస్ నాయకులు కనమేని చక్రధర్ రెడ్డి , ఏఎంసీ మాజీ చైర్మన్ అంజన్ రావు మాజీ సెస్ డైరెక్టర్ కొమ్ము బాలయ్య, విష్ణు, విద్యాసాగర్ రావు శ్రీనివాసరావు ఎల్లాగౌడ్ రవి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ రంగనాయక స్వామి దేవాలయంలో అంగరంగ వైభవంగా కార్తీక వన సమారాధన కార్యక్రమం



**సుల్తానాబాద్,నవంబర్ 16(జనంసాక్షి) :** మండలం లోని నీరుకుల్ల శ్రీ రంగనాయక స్వామి దేవాలయ ఆవరణలో ,కార్తీక వన సమారాధన కార్యక్రమం ఆదివారం,కరీంనగర్ అఖిల బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అఖిల బ్రాహ్మణ సేవా సంఘం మహిళలు అందరు ఈ కార్తీకమాసంలో భక్తిశ్రద్ధలతో ఉసిరి చెట్టు కు దీపారాధన చేయడం వలన తమ కోరికలు నెరవేరుతున్న విశ్వాసంతో పెద్ద ఎత్తున దీపారాధనలు కుటుంబ సమేతంగా తరలివచ్చిన బ్రాహ్మణులు విష్ణు శివ ఆరాధన తో, బ్రాహ్మణోత్తములచే విష్ణు శివులకు అభిషేకం, విష్ణు సహస్రనామాలు, లలిత సహస్రనామాలతో, ప్రాంగణం మారుమోగింది.శ్రీ రంగనాయక స్వామి సమారాధన కార్యక్రమానికి కరీంనగర్ నుండి దాదాపు మూడు వందల మంది బ్రాహ్మణులు తరలి వచ్చి పురాతనమైన ఎంతో మహిమాన్వితమైన శ్రీ రంగనాయక స్వామి దేవాలయాన్ని దర్శించడమే కాకుండా, ఈ ఆలయానికి వచ్చి పునీతులమైనమని భక్తులు ఎంతో ఆనందం వ్యక్తం చేశారు. అనంతరం తోగుట రంగంపేట పీఠాధితులు శ్రీశ్రీశ్రీ మాధవానంద సరస్వతి స్వామివారి శిష్య బృందం చే భక్తి గీతాలతో ప్రాంగణం అఖిల బ్రాహ్మణ సేవా సంఘం కరీంనగర్ సభ్యులు అందరు పాల్గొని, వన సమారాధ కార్యక్రమంలో అన్నదానం నిర్వహించడం జరిగింది.అఖిల బ్రాహ్మణ సేవా సంఘం కరీంనగర్ అధ్యక్షులు,కసుబా భూమేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి పురం ప్రేమ్ చందర్ రావు, ఉపాధ్యక్షులు జివి రంగారావు, శ్రీ గణేశ శారద శంకరాలయ కమిటీ అధ్యక్షులు, ఉపేందర్ శర్మ, ప్రధాన కార్యదర్శి రామక విట్టల్ శర్మ ట్రెజరర్, మూగు నాగన్న, సంఘ ముఖ్య నాయకులు, నేదునూరి వామన్ రావు, మూగు హరిశ ంకర్ శర్మ, దన్నాయక్ దామోదర్ రావు, దన్నాయక్ శ్రీనివాసరావు, సి ఎ, రామ్మోహన్ బొమ్మెన రాధా కిషన్ రావు, అయాచితుల రాజేశ్వరరావు, సుధాకర్ శర్మ, భాస్కర్ శర్మ, ,ఎర్రబాటి శశికాంత్, గంగవరం వెంకటేశ్వర శర్మ,భూ శంకర్ శర్మ, గర్రెపల్లి వామన్ శర్మ, కరీంనగర్ చుట్టూ ప్రాంతాల వారే కాకుండా సుల్తానాబాద్ ప్రాంతం నుంచి అధిక సంఖ్యలో బ్రాహ్మణులు తరలివచ్చారు.

## ముంబాయిలో అందెశ్రీ సంతాప సభ నాగెల్ల దేవానంద్



**ముస్తాబాద్ నవంబర్ 16 (జనం సాక్షి)**లోక కవి తెలంగాణ రాష్ట్ర గీతకర్త అందెశ్రీ గారి అకాల మరణానికి చింతిస్తూ.బహుజన సాహిత్య అకాడమీ జాతీయ అధ్యక్షులు శ్రీ నల్లా రాధాకృష్ణ గారి సూచన ల మేరకు.బహుజన సాహిత్య అకాడమీ మహారాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో ముంబాయి లోని వర్లిలో పద్మశాలి సమాజ సుధారక మండలి హాల్ లో . అందెశ్రీ సంతాప సభ ఏర్పాటు చేయడమైనది.ఈ సంతాప సభలో బిఎస్ఏ మహారాష్ట్ర అధ్యక్షులు నాగెల్ల దేవానంద్ మాట్లాడుతూ తెలంగాణ సమాజం గర్వించదగిన వ్యక్తి అందెశ్రీ . ఒక నిరుపేద గా పెరిగి బడికి వెల్లి చదువుకోక పోయినా అక్షరాలు ఆయన చెంత చేరాయి. అనేక అభ్యుదయ గీతాలను రాసి తెలంగాణ మలిదశ పోరాటానికి ఆయన ముందువరసలో నిలిచారు. తెలంగాణ రాష్ట్ర గీతాన్ని అందించి మొత్తం తెలంగాణ రాష్ట్ర ప్రజల మనన్నలను అందుకుని ఎందరో కవులకు , కళాకారులకు ఆయన ఒక మార్గదర్శి అయ్యారు దేశం గర్వించదగిన రచయిత అయ్యారు.కావున ఆయనకు గౌరవ పద్మశ్రీ పురస్కారాన్ని అందించాలని ఈ సందర్భం గా డిమాండ్ చేసారు.కాగా బహుజన సాహిత్య అకాడమీ మహారాష్ట్ర శాఖ ప్రధాన కార్యదర్శి గంజి సుధర్శన్ సూత్రసంచాలన చేయగా.ఓం పద్మశాలి సేవా సంఘం కేంద్రం అధ్యక్షులు పోతు రాజారాం గారు సభాధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా పోతు రాజారాం మాట్లాడుతూ అందెశ్రీ గారు చాలా నిరాడంబరుడు సాధారణ జీవితాన్ని గడిపేవారు. యస్.వి ఎడ్యుకేషన్ చైర్మెన్ శ్రీ బోగ సహదేవ్ గారు అందెశ్రీ రచించిన గేయం మాయమై పోతున్నడమ్మా మనిషన్నవాడు . అనే పాటను పాడితన సంతాపాన్ని తెలిపారు. అలాగే రచ్చ నర్సింగ్ భచ్చుభాయ్‌కార్తీక్ పోతరాల కూడా సందేశాత్మక పాటలు పాటి అందెశ్రీ గారికి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో తెలుగు సమాజ ప్రముఖులు శ్రీ వాసాల శ్రీహరి, ఆంధ్రమహాసభ చైర్మేన్ మంతెన రమేశ్ , తెలుగు మాదిగ మహ సంఘం ముంబాయి అధ్యక్షులు ఎరూల లక్ష్మన్ , పద్మశాలి సమాజ సుధారక మండలి అధ్యక్షులు కస్తూరి హరిప్రసాద్ , ప్రముఖులు చింతకింది ఆనందం , అల్లె శంకరయ్య , సురుకుట్ల సురేష్, ఆంధ్రమహాసభ వైస్ ప్రెసిడెంట్ గాజెంగి వెంకటేశ్వర్లు, ప్రముఖ వ్యాపారవేత్తలు గుర్రం స్వామిగారు , మార్గం రాజ్ పాల్ గారు , దేవరశెట్టి గంగాధర్ , ప్రముఖ సోషల్ వర్కర్స్ సత్యం మరియు కార్యవర్గ సభ్యులు తదితరులు హజరై శ్రద్దాంజలి ఘటించి మౌనం పాటించి తమ సంతాపాన్ని వ్యక్తపరిచారు.

## నారాయణపూర్ నిర్వాసితులకు నిధులు మంజూరు

**జనంసాక్షి.గంగాధర.**మండలంలోని నారాయణపూర్ రిజర్వాయర్ కింద ఇండ్లు భూములు కోల్పోతున్న నిర్వాసితులకు ప్రభుత్వం నష్టపరిహారం నిధులు మంజూరు చేసిందని ఆదివారం నారాయణపూర్ ,మంగపేట,చర్లపల్లి(ఎన్).గ్రామాల నిర్వాసితులు హర్షం వ్యక్తం చేస్తూ మధురానగర్ఎక్స్ రోడ్డు చౌరస్తాలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపెల్లి సత్యం, చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు.అనంతరం కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ నారాయణపూర్ నిర్వాసితుల ఇరవై ఏండ్ల నిరీక్షణ నెరవేరిందని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కృషితో నిర్వాసితులకు 23.50 కోట్లు రుపాయల నష్టపరిహారం మంజూరు అయినట్లు తెలిపారు,గత ప్రభుత్వం నిర్వాసితులకు పరిహారం అంధజేయడంలో నిర్లక్ష్యం వహించిదని అన్నారు,ఎన్నికల ప్రచారంలో భాగంగా నారాయణపూర్ నిర్వాసితులకు పరిహారం అందజేస్తామని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం హామీ ఇచ్చిన మాట ప్రకారం నారాయణపూర్ ముంపు గ్రామాల సమస్యను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, దృష్టికి తీసుకువెల్లి పరిహారం మంజూరు చేయించారని అన్నారు,నష్ట పరిహారాన్ని మంజూరు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి,ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంకు నిర్వాసితులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గంగాధర మార్కెట్ కమిటీ చైర్మన్ జాగిరపు రజిత శ్రీనివాస్ రెడ్డి,సింగిల్ విండో చైర్మన్ వెలిచాల తీర్మల్ రావు,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తోట కరుణాకర్,సింగిల్ విండో వైస్ చైర్మన్ వేముల భాస్కర్,మండల అధ్యక్షుడు పురమల్ల మనోహర్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దుబ్బాసి భుచ్చన్న,నాయకులు రామిడి రాజిరెడ్డి,భుర్గు గంగన్న,సాగి అజయ్ రావు,సత్తు కనుకయ్య,కర్ర విద్యా సాగర్ రెడ్డి,తోట సంధ్య,కవిత,వేముల అంజి,బాపు రెడ్డి,మేర్గ కొండయ్య,స్వామి,దీకొండ వప్రభాకర్,మ్యాక వినోద్,బెజ్జంకి కళ్యాణ్,మహేష్,గంగివేణి నవిన్, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు లక్ష్యం నిర్దేశించుకోవాలి




**సుల్తానాబాద్,నవంబర్ 16(జనంసాక్షి) :** విద్యార్థులు లక్ష్యం నిర్దేశించుకొని పట్టుదలతో ముందుకు సాగాలని ఇండియన్ పబ్లిక్ పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్, పెద్దపల్లి జిల్లా టేబుల్ టెన్నిస్ అధ్యక్షులు కోడం అజయ్ అన్నారు. సుల్తానాబాద్ స్థానిక ఇండియన్ పబ్లిక్ పాఠశాలలో శనివారం పెద్దపల్లి జిల్లా టేబుల్ టెన్నిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీలను ప్రారంభించారు. జిల్లా లోని వివిధ పాఠశాల నుంచి 100 మంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని, లక్ష్యం దిశగా ముందుకు సాగాలని, టేబుల్ టెన్నిస్ ఆడడం వల్ల మెదడు చురుకుగా పనిచేస్తుందని అన్నారు. గెలుపోటములు సమానంగా తీసుకోవాలని, రాష్ట్రస్థాయిలో విజయం సాధించి మంచి పేరు తీసుకురావాలని అన్నారు.ఈ సందర్భంగా జిల్లా స్థాయి పోటీల్లో గెలుపొంది రాష్ట్ర స్థాయికి ఎంపికైన క్రీడాకారులకు మెడల్స్ ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ పబ్లిక్ పాఠశాల ప్రిన్సిపల్ కృష్ణప్రియ, సుల్తానాబాద్ స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షులు ముస్త్యాల రవీందర్ టేబుల్ టెన్నిస్ జిల్లా కార్యదర్శి బొల్లి సత్యనారాయణ, అసోసియేషన్ కోశాధికారి గోపికృష్ణ, సహాయ కార్యదర్శి ప్రణయ్, తిరుపతి ,పీఈటీలు ఆసియా,శేఖర్ వెంకటేష్,తదితరులు పాల్గొన్నారు.

## నూతన అయ్యప్ప స్వామి దేవాలయాన్ని సందర్శించిన కాంగ్రెస్ నేత అమీరిశెట్టి తిరుపతి




**సుల్తానాబాద్,నవంబర్ 16(జన ంసాక్షి) :** మున్సిపల్ పరిధిలోని శాస్త్రి నగర్లో నూతనంగా నిర్మాణం చేస్తున్న అయ్యప్ప స్వామి దేవాలయ గుడి నిర్మాణం తుది దశకు చేరుకో వడంతో, ఆదివారం కాంగ్రెస్ పార్టీ సీనియర్ యువనేత అమీరిశెట్టి తిరుపతి, కుమార్ కిషోర్ తదిత రులు అయ్యప్ప స్వామి దేవాల యాన్ని సందర్శించారు. వారి వెంట స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షులు రవీందర్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మహేందర్, సీనియర్ పాత్రికేయులు సామల హరికృష్ణ, రామకృష్ణ తదితరులున్నారు.

## మానేరు నదిలో గుర్తుతెలియని మృతదేహం లభ్యం



**తంగళ్ళపల్లి నవంబర్ 16 (జనం సాక్షి).** తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని మానేరు నదిలో ఆదివారం ఉదయం గుర్తుతెలియని మృతదేహం లభ్యమైంది. మానేరు నదిలో చేపలు పట్టేందుకు వెళ్లిన జాలర్లకు మృతదేహం కనిపించడంతో స్థానిక పోలీసులకు సమాచారం అందించారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు గుర్తుతెలియని మగ మృతదేహంగా గుర్తించారు. సుమారు మూడు రోజుల క్రితం మృతి చెంది ఉంటాడని, అతని వయసు 40 నుండి 50 సంవత్సరాలు ఉంటాడని ఎత్తు 5.3 అడుగులు, బూడిద రంగు పాయింటు మెరున్ కలర్ జర్ కిన్ ధరించి ఉన్నాడని పోలీసులు తెలిపారు. మృతదేహాన్ని ఎవరైనా గుర్తించినట్లయితే తంగళ్ళపల్లి పోలీసులకు సమాచారం అందించాలని ఎస్సై ఉపేంద్ర చారి తెలిపారు.

## ఆధునిక యంత్రాలతో వ్యవసాయం మరింత లాభసాటి

### నిర్వాహకులు డ్రోన్ స్ప్రే పై రైతులకు అవగాహన కల్పించాలి



**జమ్మికుంట, నవంబర్ 16 (జనం సాక్షి):**ఆధునిక కాలంలో రైతులకు డ్రోన్ స్ప్రే పై అవగాహన కల్పించి, వ్యవసాయాన్ని మరింత లాభసాటిగా తీర్చిదిద్దాలని హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు. ఆదివారం రోజున జమ్మికుంట పట్టణంలోని డ్రోన్ స్ప్రే నూతన కార్యాలయాన్ని ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా ప్రణవ్ మాట్లాడుతూ డ్రోన్ స్ప్రే వలన కలిగే లాభాలు,రైతుకు ఏ విధంగా వీటి వాడకం వలన ఉపయోగం కలుగుతుందో తెలియజేయాలని నిర్వహుకుణ్ణి కోరారు.కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు అండగా ఉంటుందని,ఇలాంటి ఆధునిక యంత్రాలతో రైతులకు మరింత లాభసాటిగా చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మార్కెట్ కమిటీ చైర్మన్ఈర్ల స్వరూపబిసురేందర్ కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి



**పెద్దపల్లి,నవంబర్ 16(జనంసాక్షి) :** పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ ఈర్ల సరూప కుమారుడు విశ్వతేజ అకాల మరణ వార్త దిగ్భ్రాంతి కలిగించింది.వారి ఇంటికి వెళ్లి పరామర్శించి, విశ్వతేజ చిత్రపటానికి పూలు అర్పించి నివాళులు తెలియజేసిన లిమాజీ శాసనసభ్యులు దాసరిలి లిమనోహర్ రెడ్డి. వారు మాట్లాడుతూ "కొడుకు కోల్పోవడం ఏ తల్లిదండ్రులకైనా జీవితాంతం నిండని లోటు.ఈర్ల కుటుంబం ధైర్యంగా ఉండాలి. దేవుడు వారి కుటుంబానికి ఆత్మస్థైర్యం ఇవ్వాలి" అన్నారు.విశ్వతేజ ఆత్మకు శాంతి చేకూరాలని దేవున్ని ప్రార్థిస్తూ దీనితో పాటు కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాము అన్నారు.వారి వెంట పెద్దపల్లి పట్టణ అధ్యక్షుడు ఉప్పు రాజకుమార్,మాజీ వైస్ చైర్మన్ మోబిన్,మాజీ కౌన్సిలర్ చంద్రశేఖర్, పెంచాల శ్రీధర్, కార్తీక్, బి ఆర్ ఎస్ నాయకులు వెన్నం రవీందర్, వడ్డేపల్లి తిరుపతి, పల్లె మధు, లింగమూర్తి నాయకులు ఉన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యేలు దాసరి,కోరు కంటి



పెద్దపల్లి,నవంబర్ 16(జనంసాక్షి) : పెద్దపల్లి మండలం రాఘవ పూర్ రెడ్డి ఫంక్షన్ హాల్ లో రామగుండం మాజీ కౌన్సిలర్ బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు నారాయణదాసు మారుతి కుమార్తె వివాహ వేడుకలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన పెద్దపల్లి మాజీలి శాసనసభ్యులు దాసరి మనోహర్ రెడ్డి మరియు రామగుండం మాజీ శాసనసభ్యులు కోరుకంటి చందర్ వారి వెంట పెద్దపల్లి పట్టణ అధ్యక్షుడు ఉప్పు రాజకుమార్,పెంచల లక్ష్మణ్ బి ఆర్ ఎస్ నాయకులు ఉన్నారు.

## రోడ్డు ప్రమాదంలో గాయపడిన బాధితుడిని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే దాసరి



**పెద్దపల్లి,నవంబర్ 16(జనంసాక్షి) :** కాల్వ శ్రీరాంపూర్ మాజీ ఎంపీపీ నూనెటి సంపత్ కుమారుడు కొద్దిరో జుల క్రితం రోడ్డు ప్రమాదంలో గాయ పడి, హైదరాబాదులోని యశోద హాస్పిటల్‌లో సర్జరీ అనంతరం డిశ్చార్జ్ అయ్యి ఇంటికి చేరిన విషయం తెలుసు కున్న పెద్దపల్లి మాజీ శాసనసభ్యులు దాసరిలి లిమనోహర్ రెడ్డి వారి నివాసానికి వెళ్లి పరామర్శించి ఆరోగ్య స్థితి గురించి తెలుసుకున్నారు.త్వరగా పూర్తిగా కోలుకోవాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షించారు.వారితో పాటు మాజీ జడ్పీటీసీ వంగల తిరుపతిరెడ్డి ,స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన నరసింహ యాదవ్

పెద్దపల్లి,నవంబర్ 16(జనంసాక్షి) : జూలపల్లి మండల కేంద్రంలోని గోల్డెన్ ఫంక్షన్ హాల్ లో కుమ్మరి కుంట గ్రామానికి చెందిన ఆవుల వేణు దంపతుల కుమార్తె, రమ్యమనోజ్ కుమార్ యాదవ్ నూతన దంపతులను ఆశీర్వదించిన జూలపల్లి మండల మాజీ సర్పంచుల ఫోరం అధ్యక్షులు ధారవేణి నరసింహ యాదవ్ దంపతులు. వారితోపాటు జనం సాక్షి పత్రిక జిల్లా ప్రతినిధి. కె ఎల్ మూర్తి యాదవ్, కుమ్మరి కుంట మాజీ ఎంపీటీసీ ఆవుల రాజమౌళి యాదవ్, తదితరులు ఉన్నారు.



# జాగృతి బలోపేతం .. త్వరలోనే అన్ని స్థాయిలో కమిటీలు



**కరీంనగర్, నవంబర్ 16 (జనంసాక్షి) :**కరీంనగర్ లో జిల్లా జాగృతి ముఖ్య నాయకుల సమావేశం ఆదివారం రోజు జిల్లా అధ్యక్షుడు గుంజపడుగు హరిప్రసాద్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎల్ రూప్ సింగ్ హాజరైనారు. ఈ సందర్భంగా రూప్ సింగ్ మాట్లాడుతూ... కరీంనగర్ జిల్లాలో జాగృతిని బలోపేతం చేయాలనే నిర్ణయంతో రానున్న రోజుల్లో జాగృతి అనుబంధ విభాగాల కమిటీలు, అన్ని మండల కమిటీలు జిల్లా స్థాయిలో పూర్తిస్థాయి కార్యవర్గాన్ని ఏర్పాటు చేసుకోవాలని నిర్ణయించారు. కవితక్క చేపట్టిన జాగృతి జనం బాటా కార్యక్రమానికి ప్రజల నుండి విశేషమైన స్పందన వస్తుందని, తమ సమస్యలు చెప్పుకోవాలని ఎక్కడికక్కడ ప్రజలు ముందుకు వచ్చి వినతి రూపంలో సమస్యను వారి దృష్టికి తీసుకువచ్చే ప్రయత్నం ప్రజలు చేస్తున్నారని తెలిపారు. రాష్ట్రంలో ఉమ్మడి జిల్లా కేంద్రాలలో జనంబాటా కార్యక్రమం పూర్తి కావవచ్చిందని ప్రజా సమస్యలను కవితక్క దృష్టికి తీసుకొస్తున్నారని అన్నారు. జిల్లా అధ్యక్షుడు గుంజపడుగు హరిప్రసాద్ మాట్లాడుతూ... భవిష్యత్తులో ప్రజా సమస్యల పరిష్కారం కోసం జాగృతి ప్రజలను కలుపుకొని ప్రభుత్వం పైన పోరాడాల్సివస్తుందన్నారు. కరీంనగర్ జిల్లాలో అన్ని కమిటీలను త్వరలోనే పూర్తి చేసి పూర్తిస్థాయిలో జాగృతి గ్రామస్థాయి నుండి బలోపేతం చేసి ప్రజలకు ప్రభుత్వాలు, వాగ్దానం చేసి నెరవేర్చని హామీలన్నీ నెరవేరేవరకు ప్రజల పక్షాన కవితమ్మ నాయకత్వంలో ఉద్యమం చేపడుతామని తెలిపారు. కరీంనగర్ జిల్లాలో ఇప్పటికే జాగృతిలోకి చాలామంది చేరుతున్నారని భవిష్యత్తులో ఇంకా కలిసి వచ్చే వారందరినీ జాగృతిలోకి ఆహ్వానించి జిల్లాలో తిరుగులేని శక్తిగా జాగృతిని బలోపేతం చేస్తామన్నారు. ఈ సందర్భంగా మైనారిటీ మహిళల నాయకురాలు నౌసీన్ తోపాటు పలువురు జాగృతిలో చేరినారు.ఈ సందర్భంగా సమావేశంలో పాల్గొన్న వారు జిల్లాలో జాగృతి బలోపేతానికి సలహాలు సూచనలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి అనంద్, జిల్లా ప్రధాన కార్యదర్శి మ్యాకల తిరుపతి, జిల్లా బిసి సెల్ జిల్లా అధ్యక్షుడు శ్రీరాముల రమేష్, మాజీ ఉప సర్పంచ్ బుడిగ పర్షరం గౌడ్, గాలిపల్లి రత్నాకర్, పెండ్యాల మహేష్, అపర్ణ, సంగీత రెడ్డి, రంగరవేణి లక్ష్మణ్, యం ఎ రాజీ, సంగీత, సరూప, లక్ష్మణ్, యాకుబ్, తిరుపతి, పిట్టల సత్యం, హుస్సేన్, రోజా రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై అవగాహన పెంచుకోవాలి



**ముత్తారం నవంబర్ 16(జనంసాక్షి)** సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలని ముత్తారం ఎస్సై ఎన్ రవికుమార్ అన్నారు.ఆదివారం మండల కేంద్రంలోని అడవిశ్రీరాంపూర్ చౌరస్తా వద్ద సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సైబర్ నేరాలు బాగా పెరిగాయని,ఆన్‌లైన్ మోసాలు ఎక్కువగా జరుగుతున్నా యన్నారు. వాట్సప్‌లో వచ్చే లింక్‌లు ఓపెన్ చేయొద్దని అన్నారు.సైబర్ నేరాల్లో విద్యావంతులే అధికంగా మోసపోతుండడం బాధాకరమన్నారు .మల్టీలెవల్ మార్కెటింగ్, ఇన్వెస్ట్‌మెంట్ ఫ్రాడ్, ఇతర ఆన్‌లైన్ మోసాలు ఎక్కువగా జరుగుతున్నాయన్నారు.ప్రజల బలహీనతలే సైబర్ నేరగాళ్లకు బలంగా మారిందన్నారు.మారుతున్న టెక్నాలజీతో మోసగాళ్లు చెలరేగిపోతున్నారన్నారు.అప్రమత్తంగా ఉంటేనే నష్టం జరగదన్నారు. సైబర్ నేరగాళ్ల చేతిలో నష్టపోతే తక్షణమే 1930లో ఫిర్యాదు చేయాలన్నారు.మైనర్లకు వాహనాలు నడపడానికి ఇవ్వొద్దని, ఎవరైనా తల్లిదండ్రులు ఇస్తే వాహనాలు సీజ్ చేసి తల్లిదండ్రులపై కేసులు నమోదు చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ దేవేందర్, కానిస్టేబుల్ తోపాటు తదితరులు పాల్గొన్నారు.

## తులసి దామోదర స్వామి వారి సేవలో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



**మేడిపల్లి,నవంబర్ 16 (జనంసాక్షి):**జగిత్యాల జిల్లా మేడిపల్లి మండలం రంగాపూర్ గ్రామంలో నిర్వహించిన తులసి దామోదర కళ్యాణ మహోత్సవం,కార్తీక మాస వన భోజనాలల్లో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు.స్వామి వారి కళ్యాణ మహోత్సవంలో పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కార్తీక మాస వనభోజనాలలో పాల్గొన్నారు.స్వామి వారి దివ్య ఆశీస్సులతో ప్రజలంతా ఆయురా రోగ్యాలతో ,సుఖశాంతులతో ఉండాలని వేడుకొన్నారు.

## సిపిఐ శత జయంతి ఉత్సవాల పత్రాన్ని ఆవిష్కరించిన గుంటి వేణు

**ముస్తాబాద్ నవంబర్ 16 (జనం సాక్షి)** ముస్తాబాద్ మండల కేంద్రంలో సిపిఐ శత జయంతి ఉత్సవాల కరపత్రాన్ని ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ మాజీ జిల్లా కార్యదర్శి గుంటి వేణు సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు మీసం లక్ష్మణ్ సిపిఐ జిల్లా నాయకులు అనలేని బూదన్న సిహెచ్ అంజయ్య మల్లేశం రజిత లక్ష్మీ అంజయ్య అనురాధ బాలవ గీత ఆవని తదితరులు పాల్గొన్నారు ఖమ్మం జిల్లాలో సిపిఐ శత జయంతి ఉత్సవాల సందర్భంగా తెలంగాణ వ్యాప్తంగా బస్సు జాత ప్రారంభమైంది 17వ తేదీ ఉదయం 11 గంటలకు సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద బహిరంగ సభ బహిరంగ సభ నిర్వహించడం జరుగుచున్నది ఈ సభను విజయవంతం చేయాల్సిందిగా జిల్లా విప్లవ ప్రజానీకాన్ని కోరుతున్నాం ఈ ఈ జాతకు సిపిఐ జాతీయ నాయకులు మాజీ ఎమ్మెల్యే చాడ వెంకట్ రెడ్డి గారు మరియు సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కలపల్లి శ్రీనివాసరావు గారు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కలవేణి శంకర్ గారు నాయకత్వం వహిస్తున్నారు. ఈ వంద సంవత్సరాలలో కమ్యూనిస్టు పార్టీ అనేక త్యాగాలను చేసింది తెలంగాణ సాయుధ పోరాటాన్ని నడిపింది నైజాం సర్కార్కు వ్యతిరేకంగా పోరాడి 10 లక్షల ఎకరాలు పేదలకు వంచింది 3000 గ్రామాలు విముక్తి చేయబడ్డాయి 3000 మంది అమరులయ్యారు కమ్యూనిస్టుల మూలంగానే తెలంగాణ సాయుధ పోరాట మూలంగానే తెలంగాణ నుంచి నైజాం సర్కారు వెళ్ళగొట్ట గలిగింది డిసెంబర్ 26న 5 లక్షల మందితో దేశవ్యాప్త విప్లవ శ్రేణులు కదిలి వచ్చి ఈ సభలో పాల్గొంటారు 45 దేశాల కమ్యూనిస్టు పార్టీల ప్రతినిధులు పాల్గొంటారు ఈ బహిరంగ సభను విజయవంతం చేయాలని జిల్లా విప్లవ ప్రజానీకాన్ని కోరుతున్నాం

## కింగ్ ఫిషర్ బిర్లో చెత్త చేదారం

**ముత్తారం నవంబర్ 26(జనంసాక్షి )** బీర్లలో చెత్త ప్రత్యక్షమ వడ ంతో మందుబాబులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు.ఈ ఘటన పెద్దపల్లి జిల్లా ముత్తారం మండల కేంద్రలోని ఒక వైన్స్ షాపుకు సంబంధించిన బెల్ట్ షాప్ లో వెలుగు చూసింది.ఓ వ్యక్తి కింగ్ ఫిషర్ బీరు కొనుగోలు చేశాడు.కాస్త ముందుకొచ్చి బీరు సీసాను నిశితంగా



పరిశీలించి చూడగా,అందులో చెత్త కనిపించింది.దీంతో సదరు వ్యక్తి వైన్ షాపు యజమానులు బెల్ట్ షాపులకు విక్రయిస్తున్న తీరుపై బెల్ట్ షాప్ యజమానిపై తీవ్ర ఆగ్రహంవ్యక్తం చేశారు. నాణ్యతతో కూడిన బీర్లను విక్రయించాలని హెచ్చరించాడు.ఇలా అడ్డమైన చెత్త కలిగిన బీర్లను అమ్మడం సరైంది కాదని మండిపడ్డాడు.అంతేకాకుండా ఇలాంటి సంఘట నలు ఎక్సైజ్ అధికారుల పర్యవేక్షణ లోపంతో ఇలాంటివి జరుగు తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు